మల్కాజిగిరి లోక్‌సభ పరిధిలో ప్రధాని మోదీ నిర్వహించిన రోడ్ షోకు బాగ్‌అంబర్‌పేట డివిజన్ నుంచి బీజేపీ నాయకులు, కార్యకర్తలు తరలివెళ్లారు పార్టీ డివిజన్ అధ్యక్షుడు చుక్క జగన్ ఆధ్వర్యంలో రెడ్‌బిల్డింగ్ నుంచి బయలుదేరగా బీజేపీ హైదరాబాద్ సెంట్రల్ జిల్లా అధ్యక్షుడు డా.ఎన్.గౌతంరావు జెండా ఊపి ర్యాలీని ప్రారంభించారు.

– అంబర్‌పేట, మార్చి 15

మెరుగైన మౌలిక సదుపాయాలు కల్పిస్తాం

■ ఎమ్మెల్యే కాలేరు వెంకటేశ్

అంబర్‌పేట,మార్చి 15: కాలనీలు, బస్తీల్లో ప్రజలకు మెరుగైన మౌలిక సదుపాయాలను కల్పిస్తామని ఎమ్మెల్యే కాలేరు వెంకటేశ్ తెలిపారు. శుక్రవారం నల్లకుంట డివిజన్ భాగ్యనగర్‌లో రూ.10 లక్షలతో నూతనంగా ఏర్పాటు చేస్తున్న డ్రైనేజీ పైప్‌లైన్ పనులను డివిజన్ కార్పొరేటర్ వై.అమృతతో కలిసి ఎమ్మెల్యే ప్రారంభించారు. అనంతరం డివిజన్‌లోని ఇందిరానగర్‌లో పర్యటించి అక్కడి బస్తీవాసులతో మాట్లాడి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా బస్తీ వాసులు తమ బస్తీలో కొత్త డ్రైనేజీ, తాగునీటి పైప్‌లైన్ ఏర్పాటు చేయాలని కోరారు. దీనికి స్పందించిన ఎమ్మెల్యే త్వరలోనే కొత్త పైప్ లైన్ వ్యవస్థను ఏర్పాటుచేసేందుకు చర్యలు తీసుకుంటానని చెప్పారు. ఈ కార్యక్రమంలో జీహెచ్‌ఎంసీ డీఈ ప్రవీణ్‌కుమార్, వాటర్‌వర్క్స్ మేనేజర్ రోహిత్, వర్క్ ఇన్‌స్పెక్టర్ నరేందర్‌లతో పాటు బీఆర్ఎస్ డివిజన్ అధ్యక్షుడు మేడి ప్రసాద్, ఇతర నాయకులు పాల్గొన్నారు.



భాగ్యనగర్‌లో డ్రైనేజీ పైప్‌లైన్ పనులు ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే కాలేరు వెంకటేశ్

25వేల టీచర్ పోస్టులను భర్తీ చేయాలి

■ రాజ్యసభ సభ్యుడు ఆర్.కృష్ణయ్య

కాచిగూడ, మార్చి 15: పీఆర్సీ రిపోర్టులో తెలిపిన విధంగా ప్రభుత్వ పాఠశాలలో రిటైర్మెంట్ వల్ల ఏర్పాడ్డ 25వేల టీచర్ పోస్టులను తెలంగాణ ప్రభుత్వం వెంటనే భర్తీ చేయాలని రాజ్యసభ సభ్యుడు, బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు ఆర్.కృష్ణయ్య డిమాండ్ చేశారు. జాతీయ కన్వీనర్ గుజ్జ కృష్ణ ఆధ్వర్యంలో శుక్రవారం కాచిగూడ అభినందన్ హోటల్‌లో సమావేశాన్ని నిర్వహించారు. ముఖ్యఅతిథిగా ఆర్.కృష్ణయ్య హాజరై మాట్లాడుతూ.. ప్రభుత్వం ప్రకటించిన టెట్ పట్ల హర్షం వ్యక్తం చేశారు. ప్రభుత్వం 11 వేల టీచర్ పోస్టులను భర్తీ చేస్తానడం సరికాదని, టీచర్ పోస్టుల సంఖ్యను పెంచితే బీఈడీ, డీఈడీ చేసిన లక్షలాది మందికి అర్హత లభిస్తుందన్నారు. గత 25 ఏండ్లుగా ఎయిడెడ్ పాఠశాలల్లో 90 శాతం ఖాళీగా ఉన్న టీచర్, పీఈటీ పోస్టులను వెంటనే భర్తీ చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో నీలం వెంకటేశ్, నందగోపాల్, అనంతయ్య, రామకృష్ణ, రాజ్‌కుమార్, సుధాకర్, కృష్ణయాదవ్, రమేశ్‌యాదవ్, ప్రభుగౌడ్ తదితరులు పాల్గొన్నారు.

నిరాహార దీక్షలో పాల్గొన్న న్యాయవాదులు

న్యాయవాదుల రక్షణ చట్టాన్ని తీసుకురావాలి

కవాడిగూడ, మార్చి15:రాష్ట్రంలో న్యాయవాదులపై జరుగుతున్న దాడులను అరికట్టేందుకు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు న్యాయవాదుల రక్షణ కోసం ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ చట్టం మాదిరిగా న్యాయవాదుల రక్షణ చట్టాన్ని తీసుకురావాలని తెలంగాణ న్యాయవాదుల సురక్ష సమితి (టీఎన్ఎస్ఎస్) రాష్ట్ర అధ్యక్షుడు అశోక్‌కుమార్, ఉపాధ్యక్షుడు ఎ. సత్యనారాయణ, ప్రధాన కార్యదర్శి హైమత్ పాష డిమాండ్ చేశారు. ఈ మేరకు శుక్రవారం ఇందిరాపార్కు ధర్నాచౌక్‌లో తెలంగాణ న్యాయవాదుల సురక్ష సమితి ఆధ్వర్యంలో నిరాహార దీక్షను నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. న్యాయవాదుల సంక్షేమానికి ప్రతి ఏడాది రూ. 100 కోట్లు మంజూరు చేయాలని, 41ఎ సీఆర్‌పీసీని రద్దు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో సమితి సంయుక్త కార్యదర్శి రాజేశ్ కులకర్ణి, కోశాధికారి దేవేందర్, మీనాక్షి, అర్చన, కుమార్,ఇతర న్యాయవాదులు పాల్గొన్నారు.

నేతకాని కులానికి ప్రత్యేక కార్పొరేషన్‌ను ఏర్పాటు చేయాలి

కవాడిగూడ, మార్చి 15: రాష్ట్రంలో ఉన్న నేతకాని కులానికి ప్రత్యేక కార్పొరేషన్‌ను ఏర్పాటు చేయాలని తెలంగాణ నేతకాని మహర్ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు దుర్గం రాజేశ్, రాష్ట్ర అధికార ప్రతినిధి గోళ్ల రాజమల్లు, ఉపాధ్యక్షుడు కళాలి నర్సయ్య, కార్యదర్శి గోమాసె రాజం రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ మేరకు శుక్రవారం లోయర్ ట్యాంక్‌బండ్‌లోని డాక్టర్ బీఆర్ అంబేద్కర్ విగ్రహం వద్ద నేతకాని కులస్తులకు ప్రత్యేక కార్పొరేషన్‌ను ఏర్పాటు చేయాలని నిరసన తెలిపారు. వివిధ జిల్లా అధ్యక్షులు దుర్గం రవీందర్, దూట శేషగిరి, దుర్గం సమ్మయ్య, జనగాం లక్ష్మణ్, జాడి ఈశ్వర్, పోషన్న, పాపయ్య, రామటెంకి చిరంజీవి, ముడిమడుగుల సత్యనారాయణ పాల్గొన్నారు.

అలరించిన సినారె సినీ సంగీత విభావరి

వంశీ కల్చరల్ అండ్ ఎడ్యుకేషనల్ ట్రస్ట్, సుశీలానారాయణరెడ్డి ట్రస్టుల సంయుక్త ఆధ్వర్యంలో శుక్రవారం చిక్కడపల్లి త్యాగరాయగాన సభలో డాక్టర్ 'సినారె పాటకు పట్టాభిషేకం' పేరట నిర్వహించిన సినీ సంగీత విభావరి పలువురినీ విశేషంగా అలరించింది. ఈ కార్యక్రమంలో వంశీ సంస్థల అధినేత వంశీరామరాజు, చంద్రశేఖర్ పాల్గొని గాయనీగాయకులను సత్కరించి పురస్కారాలను అందజేయగా, నిర్వాహకులు సుధాదేవి, శైలజ తదితరులు పాల్గొన్నారు.

– ముషీరాబాద్, మార్చి 15

కళలకు కాదేది అనర్హమని నిరూపించారు

సుల్తాన్‌బజార్, మార్చి 15: కళలకు కాదేది అనర్హమని స్క్రిప్చర్ విభాగం విద్యార్థులు నిరూపించారని జేఎన్ఏఎఫ్ఏయూ వీసీ ప్రొఫెసర్ కవితాదర్యానీరావు అన్నారు. శుక్రవారం జవహర్‌లాల్ నెహ్రూ ఆర్కిటెక్చర్ అండ్ ఫైన్ ఆర్ట్స్ యూనివర్సిటీ లోని స్క్రిప్చర్ విభాగం ఫైనల్ విద్యార్థులు రూపొందించిన ఫ్రమ్ ది షట్టర్ స్టెపింగ్ ఔట్ ఆర్ట్ ఎగ్జిబిషన్‌ను ఆమె ముఖ్య అతిథిగా విచ్చేసి వర్సిటీ రిజిస్ట్రార్ ప్రొఫెసర్ కొడాలి సుందర్‌కుమార్, కాలేజ్ ఆఫ్ ఫైన్ ఆర్ట్స్ ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ గంగాధర్, స్క్రిప్చర్ విభాగం కో-ఆర్డినేటర్ కాంతారెడ్డి, అసిస్టెంట్ ప్రొఫెసర్ వంశీకృష్ణలతో కలిసి ప్రారంభించారు.

బహుజన మేధావి కాన్షీరామ్ జయంతి

చిక్కడపల్లి, మార్చి15 : బంధు సొసైటీ ఆధ్వర్యంలో శుక్రవారం సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో మాన్యవార్ – కాన్షీరాం 91 జయంతి కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి రిటైర్డ్ సీఆర్‌సీ సికింద్రాబాద్ దార్ల పోతురాజు, రిటైర్డ్ ఐఆర్‌టీఎస్ అధికారి, ప్రముక సంఘ సేవకుడు అప్పికట్ల భరత్ భూషన్, బంధు సొసైటీ అధ్యక్షుడు పల్లెల వీరస్వామి హాజరై మాట్లాడుతూ బడుగు బలహీనవర్గాలను ఐక్యం చేసి అసెంబ్లీ, పార్లమెంట్‌లో అడగు పెట్టని కులాలను చట్టసభల్లోకి పంపిన రాజకీయ దురంధురుడు కాన్షీరాం అని అన్నారు. ఈ కార్యక్రమంలో సొసైటీ ప్రధాన కార్యదర్శి దేవదానం, కార్యనిర్వాహక కార్యదర్శి హంసరాజు, నర్సింగరావు, కనకయ్య, పవన్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

కాన్షీరామ్ చిత్ర పటానికి నివాళులర్పిస్తున్న భరత్ భూషన్, వీరస్వామి తదితరులు

రక్తదాన శిబిరం

చిక్కడపల్లి, మార్చి 15: ఎస్ఎఫ్ఐ, డీవైఎఫ్ఐ మైదరాబాద్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో శుక్రవారం సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో భగత్‌సింగ్ యువజన ఉత్సవాల సందర్భంగా రక్తదాన శిబిరం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన సన్ సీడ్ హాస్పిటల్ చైర్మన్ డాక్టర్ అన్వేష్ మాట్లాడుతూ తలసీమియా వ్యాధి బాధితులకు యువత అండగా ఉండాలని సూచించారు. ఎస్ఎఫ్ఐ, డీవైఎఫ్ఐ రాష్ట్ర అధ్యక్షులు టి.నాగరాజు, కోట రమేశ్, జిల్లా అధ్యక్షుడు లేనిన్, అశోక్‌రెడ్డి, అశ్మీబాబు పాల్గొన్నారు.

బీఆర్ఎస్ అభ్యర్థి కాసాని జ్ఞానేశ్వర్‌కు మద్దతు

చేవెళ్ల పార్లమెంట్ బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థిగా కాసాని జ్ఞానేశ్వర్ పేరును బీఆర్ఎస్ అధినేత, మాజీ సీఎం కేసీఆర్ ప్రకటించడం పట్ల బీడీఎల్ తెలంగాణ ఎంప్లాయీస్ యూనియన్, ఓబీసీ ఉద్యోగుల సంఘం అధ్యక్షుడు వి.దానకర్ణాచారి హర్షం వ్యక్తం చేశారు. శుక్రవారం దానకర్ణాచారి ఆధ్వర్యంలో కాసాని జ్ఞానేశ్వర్‌ను కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సురేందర్ ముదిరాజ్, సంతోష్‌ముదిరాజ్, బి.కృష్ణ పాల్గొన్నారు.

– కాచిగూడ, మార్చి 15

పూడికతీత పనుల పరిశీలన

బాగ్‌అంబర్‌పేట డివిజన్ మల్లికార్జుననగర్‌కు వరద ముంపు లేకుండా చూడాలని కార్పొరేటర్ బి.పద్మావెంకటరెడ్డి అన్నారు. జీహెచ్ఎంసీ ఎస్ఈ అనిల్‌రాజ్, ఈఈ పేర్రాజు, వర్క్ ఇన్‌స్పెక్టర్ రవితో కలిసి కార్పొరేటర్ మల్లికార్జుననగర్‌లో పూడికతీత పనులను పరిశీలించారు. అలాగే మొహని చెరువు వద్ద చేపట్టిన ఎస్ఎన్‌డీపీ పనులను కూడా పరిశీలించారు. పూడికతీతను సక్రమంగా చేపట్టాలని చెప్పారు.

– అంబర్‌పేట, మార్చి 15

విద్యార్థులకు బహుమతుల ప్రదానం

విఫోకస్ ఎడిటెక్ సొలిషన్స్ హైదరాబాద్ వారి ఆధ్వర్యంలో శుక్రవారం రవీంద్రభారతిలోని మెయిన్‌హాల్‌లో వివిధ పాఠశాలలకు చెందిన విద్యార్థుల ప్రతిభ పరీక్షలో నెగ్గిన విద్యార్థులకు బహుమతుల కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా వీఫోకస్ ఎడిటెక్ సోలిషన్స్ డైరెక్టర్ సీహెచ్ దామోదర్ విచ్చేసి విద్యార్థులకు బహుమతులను ప్రదానం చేశారు.

– రవీంద్రభారతి, మార్చి15

ఘనంగా లాంప్ లైటింగ్ వేడుకలు

విద్యానగర్‌లోని ఆంధ్రమహిళా సభ బీఎస్సీ నర్సింగ్, జీఎన్ఎం విద్యార్థులు లాంప్ లైటింగ్ వేడుకను శుక్రవారం ఘనంగా నిర్వహించారు. జనరల్ నర్సింగ్ 33వ బ్యాచ్, బీఎస్సీ నర్సింగ్ 20 వ బ్యాచ్ విద్యార్థులు ఈ వేడుకల్లో పాల్గొన్నారు. ముఖ్య అతిథిగా ఏఎంఎస్ అధ్యక్షురాలు ఎన్.ఉషారెడ్డి, వైస్ ప్రెసిడెంట్ జీఎల్‌కే దుర్గ,గాంధీ స్కూల్ ఆఫ్ నర్సింగ్ రిటైర్డ్ ప్రిన్సిపాల్ అస్కుసలోమీ, కార్యదర్శి డా.రమాదేవి, ప్రిన్సిపాల్ శ్రావ్యస్పందన పాల్గొన్నారు.–అంబర్‌పేట, మార్చి 15

బీజేపీ నాయకుడు పత్తి అనిల్ మృతి

గోల్నాక, మార్చి 15 : అంబర్‌పేట డివిజన్ పటేల్‌నగర్‌కు చెందిన సీనియర్ బీజేపీ నాయకుడు పత్తి అనిల్ (48) కన్నుమూశారు. ప్రస్తుతం బీజేపీ బీసీ మోర్చ సెంట్రల్ జిల్లా అధ్యక్షుడుగా కొనసాగుతున్న ఆయన గత కొన్ని రోజులుగా ఆనారోగ్యం బారిన పడి ఓ ప్రైవేటు దవాఖానలో చికిత్స పొందుతూ శుక్రవారం మధ్యాహ్నం తుదిశ్వాస విడిచారు. శనివారం ఉదయం మోహిన్ చెర్వు శ్మశాన వాటికలో పత్తి అనిల్ అంత్యక్రియలు నిర్వహిస్తున్నట్లు కుటుంబసభ్యులు తెలిపారు.

పునఃనిర్మాణ కమిటీ ఏర్పాటుకు నోటిఫికేషన్

చిక్కడపల్లి, మార్చి15 : చిక్కడపల్లి వివేక్‌నగర్ శ్రీ ఆంజనేయ స్వామి దేవాలయంలో పునఃనిర్మాణ కమిటీ నియామకానికి దేవాదాయ ధర్మాదాయ శాఖ నోటిఫికేషన్ జారీ చేసింది. ఈ సందర్భంగా దేవాలయం ఈవో మాచర్ల దేవనాథం మాట్లాడుతూ.. నోటిఫికేషన్ జారీ అయిన రోజు నుంచి 10 రోజుల లోగా ఆస్తికి గల భక్తులు బొగ్గులకుంటలోని దేవాదాయ శాఖ సహాయ కమిషనర్‌కు దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. ఈ నోటిఫికేషన్‌ను దేవాలయంలోని నోటీస్ బోర్డు, ముషీరాబాద్ మండల కార్యాలయం, జీహెచ్ఎంసీ కార్యాలయం బోర్డులపై అతికించినట్లు ఆయన తెలిపారు.

అంబర్‌పేట డివిజన్ పటేల్‌నగర్ నాలాలో శుక్రవారం పూడికతీత పనులను స్థానిక కార్పొరేటర్ విజయ్‌కుమార్‌గౌడ్ పరిశీలించారు. పనుల్లో వేగం పెంచాలని ఆయన సంబంధిత అధికారులకు సూచించారు.

– గోల్నాక, మార్చి 15

విశ్వకర్మ పథకాన్ని సద్వినియోగం చేసుకోండి

కేంద్రం ప్రవేశపెట్టిన విశ్వకర్మ సంక్షేమ పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఓబీసీ మోర్చా జిల్లా అధ్యక్షుడు సి.వినోద్‌యాదవ్ కోరారు. వందలాది మందికి విశ్వకర్మ పథకాన్ని అందించడానికి సహకరించిన వినోద్‌యాదవ్‌ను విశ్వకర్మ స్క్రీనింగ్ కమిటీ చైర్మన్‌గా నియమిస్తూ శుక్రవారం జిల్లా ఇండస్ట్రియల్ జనరల్ మేనేజర్ ఎం.ప్రీతిపవన్‌కుమార్ నియమాక పత్రాన్ని అందజేశారు.

– కాచిగూడ, మార్చి 15

నాగర్‌కర్నూల్ కో-ఆర్డినేటర్‌గా రఘునాయక్

పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో ఏఐసీసీ ఆదివాసీ కాంగ్రెస్ విభాగం నియోజకవర్గాలకు కో-ఆర్డినేటర్లను నియామకం చేసింది. నాగర్‌కర్నూల్ పార్లమెంట్ ఎన్నికల కో-ఆర్డినేటర్‌గా టీపీసీసీ ఆదివాసీ కాంగ్రెస్ రాష్ట్ర వైస్ చైర్మన్ రఘునాయక్ రూడావత్ నియమితులయ్యారు. శుక్రవారం టీపీసీసీ ఆదివాసీ విభాగం రాష్ట్ర చైర్మన్ బెలయ్యనాయక్ ఉత్తర్వులు జారీ చేశారు. ఏఐసీసీ, టీపీసీసీ నాయకులకు రఘు నాయక్ కృతజ్ఞతలు తెలిపారు.

– తెలుగు యూనివర్సిటీ, మార్చి 15

మక్కా మసీద్‌లో ప్రార్థనలు

రంజాన్ మాసం మొదటి శుక్రవారాన్ని పురస్కరించుకుని చార్మినార్ మక్కా మసీద్‌లో జరిగిన ప్రార్థనలకు నాంపల్లి, కార్వాన్, యాకుత్‌పురా, బహదూర్, చార్మినార్ ఎమ్మెల్యేలు మహ్మద్ మాజీద్ హుస్సేన్, కౌసర్‌మొహినుద్దీన్, జాఫర్ హుస్సేన్ మెరాజ్, మహ్మద్ మొబిన్, జుల్ఫికర్ అలీ పాటు, ఎమ్మెల్సీలు తరలి వెళ్లారు. ఈ సందర్భంగా ఎంఐఎం పార్టీ అధ్యక్షుడు హైద్రాబాద్ ఎంపీ అసదుద్దీన్ ఒవైసీ ప్రసంగించారు.

– మెహిదీపట్నం మార్చి 15

లంగర్‌హౌస్‌లో హెల్ప్‌డెస్క్ ఏర్పాటు

మెహిదీపట్నం మార్చి 15: కార్వాన్ నియోజకవర్గం లంగర్‌హౌస్ డివిజన్‌లో ప్రజాపాలనకు సంబంధించిన దరఖాస్తుల పరిశీలన కోసం వార్డు కార్యాలయంలో హెల్ప్‌డెస్క్ ఏర్పాటు చేశారు. ఈ హెల్ప్‌డెస్క్‌ను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఎంఐఎం నాయకులు రమేశ్ అన్నారు.

క్యాలెండర్లు పంపిణీ

మెహిదీపట్నం మార్చి15: నాంపల్లి నియోజకవర్గం మల్లేపల్లి డివిజన్ ఆగాపురాలో బీజేపీ నాయకులు ప్రజలకు అయోధ్య రామమందిర నమూనాలను, క్యాలెండర్లను అందించారు.ఈ కార్యక్రమంలో పార్టీ కన్వీనర్ కొల్లూరు పవన్‌కుమార్, నాయకులు ఎం. చంద్రశేఖర్, లక్ష్మణ్, గణేశ్, మధు, సత్యనారాయణ పాల్గొన్నారు.

22న ఎన్‌హెచ్ఎం ఉద్యోగుల సమ్మెబాట

సుల్తాన్‌బజార్, మార్చి 15: ఈ నెల 22న ఎన్‌హెచ్ఎం ఉద్యోగుల సమ్మె బాట పడుతున్నట్లు ఎన్‌హెచ్ఎం రాష్ట్ర అధ్యక్షుడు, ఏఐటీయూసీ రాష్ట్ర ఉప ప్రధాన కార్యదర్శి ఎం. నరసింహా అన్నారు. ఈ మేరకు నేషనల్ హెల్త్ మిషన్‌లో విధులు నిర్వర్తిస్తున్న కాంట్రాక్టు, ఔట్ సోర్సింగ్ ఉద్యోగులతో కలిసి శుక్రవారం కోఠిలోని ఎన్‌హెచ్ఎం డైరెక్టర్ కార్యాలయం ముందు నిరసన తెలిపిన అనంతరం వినతి పత్రాన్ని అందజేశారు. ఎన్‌హెచ్ఎం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రామరాజేశ్ ఖన్నా తదితరులు పాల్గొన్నారు.

యూత్ కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్‌గా గ్యార మురళి

నాంపల్లి నియోజకవర్గం యూత్ కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్‌గా మెహిదీపట్నంకు చెందిన సీనియర్ నాయకుడు గ్యార మురళిని నియమించారు. ఈ మేరకు శుక్రవారం మెహిదీపట్నంలో వర్కింగ్ ప్రెసిడెంట్‌గా నియమితులైన గ్యార మురళి మాట్లాడుతూ.. పార్టీ అధిష్టానం అప్పగించిన పనిని బాధ్యతతో నిర్వహిస్తానని పేర్కొన్నారు.

– మెహిదీపట్నం మార్చి 15

జీవశాస్త్రంతో మహిళలకు ఉజ్వల భవిష్యత్తు : డాక్టర్ మీనాక్షి

సుల్తాన్‌బజార్,మార్చి 15: జీవశాస్త్రంపై విద్యాభ్యాసంతో మహిళలకు ఉజ్వల భవిష్యత్తు ఉందని కేంద్ర ప్రభుత్వ డిపార్ట్‌మెంట్ ఆఫ్ బయోటెక్నాలజీ మాజీ సలహాదారులు, మాజీ సైంటిస్ట్ డాక్టర్ మీనాక్షి మున్షీ అన్నారు. ఈ మేరకు శుక్రవారం తెలంగాణ మహిళా విశ్వవిద్యాలయం డిపార్ట్‌మెంట్ ఆఫ్ జెనెటిక్స్ అండ్ బయోటెక్నాలజీ, బయోక్లూస్ ఆర్గనైజేషన్ సంస్థల అధ్వర్యంలో ఉమెన్ ఇన్ బయోలాజీ అనే అంశంపై రెండు రోజుల జాతీయ సదస్సును నిర్వహించారు. ఈ సదస్సుకు ముఖ్య అతిథిగా విచ్చేసిన ఆమె టీఎంవీ ఇన్‌చార్జి వీసీ ప్రొఫెసర్ ఎం విజ్జులత, టీఎంవీ స్పెషల్ ఆఫీసర్ ప్రొఫెసర్ సరస్వతమ్మ, సదస్సు కన్వీనర్ డాక్టర్ రూపశ్రీ, ఆర్గనైజింగ్ సెక్రటరీ డాక్టర్ మంజరి, డాక్టర్ జ్యోతిలతో కలిసి సదస్సును ప్రారంభించారు. ఈ కార్యక్రమం లో కళాశాల విద్యార్థినులతో పాటు జాతీయ స్థాయిలోని వివిధ విద్యా సంస్థలకు చెందిన ప్రముఖులు పాల్గొన్నారు.

జాతీయ సదస్సులో పాల్గొన్న మాజీ సైంటిస్ట్ డాక్టర్ మీనాక్షి మున్షీ తదితరులు

నందకిశోర్ రాజీనామాతో పార్టీకి నష్టమేమి లేదు

ఆశిష్ కుమార్

అబిడ్స్, మార్చి 15 : నందకిశోర్‌వ్యాస్ బీఆర్ఎస్ పార్టీకి రాజీనామా చేయడం విచారకరమని పార్టీ నాయకులు ఆశిష్‌కుమార్‌యాదవ్ అన్నారు. ఈ మేరకు శుక్రవారం ఆయన తన కార్యాలయంలో నిర్వహించిన సమావేశంలో మాట్లాడుతూ.. నందకిశోర్‌వ్యాస్ పార్టీని వీడటంతో పార్టీకి జరిగే నష్టమేమి లేదని అన్నారు. పార్టీ పటిష్టతకు, గోషామహల్ నియోజకవర్గ ప్రజలకు ఎళ్లవేళలా అందుబాటులో ఉండి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని ఆయన తెలిపారు.

బీఆర్ఎస్ పార్టీకి నందకిశోర్ రాజీనామా

అబిడ్స్, మార్చి 15: బీఆర్ఎస్ పార్టీ గోషామహల్ నియోజకవర్గ ఇన్‌చార్జి నందకిశోర్ వ్యాస్ రాజీనామా చేశారు. ఈ మేరకు శుక్రవారం ఆయన తన రాజీనామా లేఖను కేటీఆర్‌కు, తెలంగాణ భవన్‌కు ఫ్యాక్స్‌లో పంపించారు. శనివారం గాంధీ భవన్‌లో కాంగ్రెస్ పార్టీ తెలంగాణ రాష్ట్ర ఇన్‌చార్జి దీపాదాస్ మున్షీ ఆధ్వర్యంలో సీఎం రేవంత్‌రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ కండువాను కప్పుకోనున్నట్లు ఆయన వివరించారు. గోషామహల్‌లో కాంగ్రెస్ పార్టీకి పూర్వ వైభవం తీసుకువచ్చేందుకు తన వంతు కృషి చేస్తానని అన్నారు.

తెలంగాణ కోసం ప్రాణాలు అర్పించిన అమరుల కుటుంబ సభ్యులకు రాజకీయ పార్టీలు పార్లమెంట్ ఎన్నికలలో టికెట్లను కేటాయించాలని అమరుడు శ్రీకాంతాచారి తల్లి శంకరమ్మ డిమాండ్ చేశారు. రాజకీయ పార్టీలు టికెట్లను అమరుల కుటుంబాలకు కేటాయించాలని కోరుతూ శుక్రవారం గన్ పార్కులోని అమర వీరుల స్థూపం వద్ద నిరసన వ్యక్తం చేశారు.

– తెలుగు యూనివర్సిటీ, మార్చి 15

PUBLIC NOTICE

The general public hereby informed that my client namely Mahesh Akul, S/o.Ashok Akul, Aged about 37 years, R/o. H.No. 3-1-519/1, Nimboliadda, Kachiguda, Hyderabad, T.S., intending to enter into Agreement of sale with Smt. Madhurima Dev W/o. Manda Anil kumar D/o.T.Damodar Dev R/o.H.No.3-4-1007/D2, Near Avanthi College, Barkatpura, Hyderabad, in respect of purchasing of property i.e. portion house bearing No. 3-4-1007 with proportionate plinth area of 1395.00 sq.ft, constructed on plot of land with undivided proportionate share to the extent of 60.00 sq.yds or 50.1 sq.mtrs, situated at Barkatpura, Hyderabad, T.S., (PTI No. 1090307070) which was gifted through registered Gift Settlement Deed doct.No.1334 dt.02/05/2000, if any member of the general public has any right, title, claim or interest in respect of the above said property they are hereby called upon to furnish particulars of such claim along with copies of documents, etc. and contacted to cell No.9967956135, to undersign within a period of 7 days from the date of this publication, failing which my client shall proceed with the transaction and conclude the same, objections if any raised subsequently will not be entertained.

Sd/- **DONIKENI SATYANARAYANA**
Advocate
C-2, Pavani Homes, Nandagiri Colony, Huda Enclave, Road No-70, Jubilee Hills, Hyderabad-500033,
Cell. 9010009941

ఉస్మానియా దవాఖాన అభివృద్ధికి స్వచ్ఛంద సంస్థలు అందిస్తున్న సేవలు అభినందనీయమని దవాఖాన సూపరింటెండెంట్ డాక్టర్ బి.నాగేందర్ అన్నారు. ఈ మేరకు శుక్రవారం రోగి సహాయత ట్రస్టు, దాత పరేఖ్ ఇచ్చిన విరాళాలతో దవాఖానలో కంటి (ఆప్తమాలజీ) ఆపరేషన్ థియేటర్‌ను ఆయన ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఉస్మానియా దవాఖాన అడిషనల్ సూపరింటెండెంట్ డాక్టర్ త్రివేణి, ఆప్తమాలజీ విభాగం ప్రొఫెసర్ డాక్టర్ అతుల్ గుప్తా, ఆర్ఎంవో డాక్టర్ బండారి శ్రీనివాస్, వైద్యసిబ్బంది పాల్గొన్నారు.

– సుల్తాన్‌బజార్, మార్చి 15

ఎమ్మెల్సీ కవిత అరెస్ట్‌కు నిరసనగా రాస్తారోకో

ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత అరెస్ట్‌ను నిరసిస్తూ శుక్రవారం రాత్రి నాంపల్లి నియోజకవర్గ బీఆర్ఎస్ పార్టీ నాయకులు మెహిదీపట్నం సరోజినిదేవి కంటి ఆస్పత్రి వద్ద రాస్తారోకో నిర్వహించారు. కేంద్ర ప్రభుత్వ దిష్టిబొమ్మను దహనం చేశారు. సీనియర్ నాయకులు సి.సంజయ్, యూసుఫ్, మాజీద్, ఇక్బాల్, సర్వర్, నయీం తదితరులు పాల్గొన్నారు.

– మెహిదీపట్నం మార్చి 15

IN THE COURT OF THE HON'BLE IX ADDITIONAL DISTRICT JUDGE: RANGA REDDY DISTRICT: AT L.B.NAGAR
O.S.No. 772 OF: 2023

Between:
Sri Kondakala Laxmikanth.
... Plaintiff.
AND
Sri.Kondakala Naveenkanth.. & others
... Defendants

To,
Smt Kondakala Naga Jyothi, D/o Late K.Agmaiah, Aged about 46 years, Occupation : Household, R/o. KNo.9-1-34/62, Babu Nagar, Langerhouse, Hyderabad, T.S-500008.

Take notice that above named Plaintiff filed the above suit against you and others for Partition and Separate Possession in respect of the land admeasuring Ac.1-31 Gts, in Sy.Nos. 391 Situated at Puppalguda Village, Gandipet Mandal (earlier Rajendranagar Mandal), Ranga Reddy District. The above suit is stand posted to 26.03.2023 for your appearance. Therefore, you are directed to appear in person or through advocate on 26.03.2023 at 10:30 AM, before this Hon'ble Court. Failing which, the matter will be heard and decided in your absence by setting you ex-parte.

// BY ORDER OF THE HON'BLE COURT / /
M/s.M.MAHESH, G.PRIYANKA, RAJNANDANI, Advocates
Office at Plot No.332-B., Phase-III, Road No.82, Jubliehills, Hyderabad.
COUNSEL FOR THE PLAINTIFFS.

మహారాజశ్రీ గౌరవనీయులైన ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి నంద్యాల వారి కోర్టులో
OS No.592/2019

కాసు సురేష్ గాంధీ, వయస్సు 32Y, S/o. కాసు ఏసుదాసు, బ్లాక్ R, ప్లాటు నెం.15, భరణ